రెండు కొండల మధ్య ఆవూరు. ఊరంటే మామూలు వూరు కాదు! అదో, అందమైన గూడెం... "ప్రకృతి చెట్టుకి కొమ్మలక్కడి మనుషులు, వాళ్ళ జీవితాలు స్వేచ్ఛగా రెక్క విప్పుకొన్న పక్షులు."

తొందరగా తెల్లరింది. పగలంటే— ఆ పల్లె జీవులకు ఇష్టంలేదు. ముఖ్యంగా ఆ కొబ్బరాకుల గుడిసెలో...

"ఏందిమావా! నువ్వు ఇట్టా!" సింగి అధరాలు మధురంగా పలికాయి. "తెల్లారింది లే మావా!" తనపైకి తాచుపాములా పాకుతూ పోతున్న కేశవుణ్ణి వారిస్తూ అందామె. సరసానికి పగలూ... రేయీ ఏంటే సింగీ... ఆమెను ఆక్రమిస్తూ గొణిగాడు.

"ఇట్టాగైతే, కడుపునిండేట్టే!" ఆమె నవ్వుతూ అనింది. "కడుపు నింటానికి తొందరేముందే బుల్లీ. ఇట్టా నీ కళ్లలోకి చూస్తూ తొంగుంటే ఆకలేముందే" మళ్లీ దూకబోయాడు. "అరె...ఆ...ఆ..దూరం ఫఫఫ దూరం...అసలే ఆ 'బస్తీ మేస్త్రీ' చెడ్డోడు. పన్లోకి తొందరగా ఎళ్ళు మావా... అతన్ని బయటకు తోసిందామె.

పురివిప్పిన నెమలి లాంటి అడవి. కోటి అందాలు పలికించే కలకంఠి ఆ అడవి. అక్కడ ఆ అడవి మధ్య చెట్లు నరుకుతున్నారు గూడెం ప్రజలు. అంటే కావాలనే వాళ్లు నరకడం లేదు. ఎవరైనా వేజేతులా అందాల్ని నలిపేస్తారా? అలా వన్య సంపదను నాశనం చేస్తే వాళ్లకొచ్చే ప్రతిఫలం పదో పాతికో కావీ, ఆ వచ్చేదే వాళ్ళకు పదివేలు.

"రాత్రి బాగా జాగారం చేసినట్టున్నావేరా ... కేశవా?" ముసిముసిగా నవ్వుతూ అడిగాడో వృద్ధుడు. అందరూ నవ్వారు. "జాగారం ఏంటి ముసలోడా. శివరాత్రి విందులాట. భజన" మళ్లీ నవ్వారంతా.

సింగి, కేశవుడి జంట ఆ గూడెం, గూడెంలోకి ముచ్చటైన జంట. పైగా కొత్తగా మనువాడిన జంట. పగలేముంది... రాత్రే ముంది... గూడెమంతా గుప్పుమంటూ వీరిద్దరి సరసాల సందళ్ళు.

"ఏందిరా... వీయవ్వ! మాటలు వావా జాస్తిగా రావిస్తున్నారు. పని లాగించండహె" మేస్త్రీ కేకేసినాడు. మేస్త్రీ పేరు భుజంగరాయుడు. అడవుల్లో చెట్లు కొట్టించి కోట్లు గడించాడు. అంతేకాదు. వయసు మీద పడ్తున్నా చెయ్యరాని చేష్టలు— ఛీకొట్టినా, చేస్తుంటాడు. ఈ అమాయకుల్ని డబ్బుతో దోమకోవడం నేర్చుకొన్నాడు.

● ● ● ● ●

సూరీడు నడి నెత్తి నుంచి, పడమటకు దిగడానికి సాగుతున్నాడు. కేశవుడింకా తిండికి రాలేదు. సింగిలో ఆతురత ఎక్కువయింది. కేశవుడు అందరికంటే బాగా కష్టపడి పని చేస్తాడు. పైగా మంచి వయసులో వున్నవాడు. వేళకు తిండి లేకుంటే ఎట్టా? తన పెనిమిటి ఆకలి తనదిగా భావించి సింగి కుంగిపోతోంది. చూసి... చూసి ఇక లాభం లేదనుకొంది. అడవి పిట్టల వేపుడు అన్నంతో పెట్టి మూట కెత్తింది. అడవిలోకి బయల్దేరింది.

"నీకెందుకే ఈ శ్రమ బుల్లీ" ప్రేమగా ఆమె పెడ్తున్న అన్నం ముద్దల్ని మింగుతూ అన్నాడు కేశవుడు. "నువ్వు తినకుంటే నాకు సగించదు మావా. నువ్వు లేకుండా నేనెప్పుడైనా, ఎంగిలి పడ్డానా చెప్పు!" ఆమె స్వచ్ఛమైన ప్రేమకు ఆనందంతో పొంగిపోయాడు కేశవుడు. ఓ ముద్దను ఆమె నోట్లోకి నెట్టాడు. వీరిద్దరి ప్రణయానికి కోయిల కుహూ... కుహూ మని కూసింది. దాంతో పాటు ఓ తీతువు పిట్టా భీకరంగా అరిచింది.

ఎవర్రా... ఆ చెకుముకి పిట్ట? భుజంగరాయుడు అడిగాడు. "కేశవుడి ఇంటిది దొరా! నిప్పులాంటిది. సీతలాంటి మహాతల్లి అయ్యాగారూ." జంబు అన్నాడు భయంగా.

"అరె... ఛీ నీయవ్వ! ఈ భుజంగ రాయుడంటే ఏమనుకొన్నావురా! మాటంటె మాటే చూపంటే చూపే.

ఈయాల పున్నమి పండి పోవల్సిందే. హ్హా...హ్హా!" భీకరంగా నవ్వాడు రాయుడు. జంబు వణికిపోయాడు— 'వీడివల్ల ఎంత మంది కన్నెపిల్లల జీవితాలు కూలిపోలేదు: దుర్గమ్మ తల్లీ వీడి బారి నుంచి ఆసింగిని కాపాడు'—జంబు మనసులో కోరుకొన్నాడు.

"మావా ఈ యాల పున్నమి తెల్సా?" తన గుండెల్లో ముఖం దాచుకొంటున్న కేశవుణ్ణి అందుకొంటూ అనింది సింగి. "ఈ రాత్రి ఎన్నెల మన జీవితాల్లోకి నిండిపోవాల...

"రే కేశవా!" ఉలిక్కిపడి ఈలోకంలోకి పడ్డాడు కేశవుడు. "ఇట్రారా" మేస్త్రీ కరుకుగొంతు పిల్చింది. గొడ్డలి పడేసి వెళ్లాడు. "చేసిన పని చాలు గాని పొద్దు వాలేట్టుంది. ఇంటికెళ్ళు ఎగిరి గంతేయాలని పించింది కేశవుడికి. "దీపాలు పెట్టగానే తొందరగా రారా" పాతాళంలోకి పడిపోయాడు కేశవుడు. "ఎంట్రా అదోలా వున్నావ్" కోపంగా అన్నాడు రాయుడు. ఎదురు చెప్పలేని పరిస్థితి. "అలాగే అయ్యగారూ" అనేసి వచ్చాడే గానీ, అతని మనసు, మనసులో లేదు.

"పోన్లే మావా... పెద్దాయన ఏదో అవసరం ఉండి పిల్చుంటాడు. పున్నమి ఎళ్ళకముందే తొందరగా వచ్చెయ్" దీపాలు పెట్టారు. "వెళ్లనా సింగీ..." కేశవుడి కళ్లలో నీటి తడి. "అరె, ఏంది! పిచ్చి! ఏమైంద"ని అంటున్న సింగి ముఖాన్ని ఆత్రంగా ముద్దులతో ముంచేసాడు.

చెప్పింది గుర్తుందిగా... "ఈ ఉత్తరాన్ని

# ఇదేనేమో మానవత్వం!

— పి.ఆర్. కృష్ణ

భద్రంగా ఊరు చేర్చాలి'' వెళ్ళిరా రాయుడు ఆజ్ఞాపించాడు. కేశవుడు మవునంగా బయల్దేరాడు.

తలుపు చప్పుడైంది. సింగి మనసు ఆనందంగా పొంగింది. ''మామ వచ్చేసుంటాడు'' పరుగున వెళ్ళి తలుపు తీసింది. వెంటనే ఓ అడుగు వెనక్కేసింది. ''తమరా! ఎందుకొచ్చారు బాబుగారు?'' కొంగు గుండెల మట్టూ మట్టుకొనిందామె. రాయుడు లోనికి దూరి తలుపేసాడు. ఆమె బెదిరిపోయింది. ''అయ్యా నీ కూతుర్లాంటి దాన్ని... తప్పు బాబుగారు... వద్దయ్య గారూ'' ఆమె ఆక్రందనలు ఆ రాక్షసుడి చెవిన పడలేదు. అడవి దున్నలా ఆమ్మీద పడ్డాడు. లేడి పిల్లలా నలిగిపోయిందామె.

● ● ● ● ●

తెల్లారింది. మబ్బుల మసురు కొన్నాయి. గుండెలు బాదుకొంటూ రోదిస్తున్నాడు కేశవుడు. ''అయిందేదో అయింది. మిగతా జరిగే పనులు చూడు కేశవా'' అతన్ని అనునయిస్తూ అన్నాడు.

● ● ● ●

అపరశివుడిలా వున్న కేశవుణ్ణి చూసి, రాయుడి కూతురు విగురుటాకులా వణికిపోయింది. ''ఎవర్నువ్వు? ఏం కావాలి? ఆ మాటలేవీ కేశవుడు పట్టించుకోలేదు. ఆమ్మీదకు శివంగిలా దూకాడు, కెవ్వుమందామె.

''నీ చెల్లెల్లాంటి దాన్ని! ప్లీజ్ నన్నొదిలేయ్'' వేయి పిడుగులు ఒకేసారి నెత్తిన పడ్డట్టయ్యింది కేశవుడికి. దిగ్గున పైకి లేచాడు. ఆటవికుడైనా తనకూ మానవత్వం వుంది. ''ఛ... నన్ను క్షమించమ్మా''కేశవుడు తూర్పు వైపు సాగిపోతున్నాడు. రాయుడి కూతురు ఆశ్చర్యంలో నుంచి ఇంకా తేరుకోలేదు. ''అనాగరికుడిలో మానవత్వం'' ఆమె కేశవుడు వెళ్లిన దారివెంటే చూస్తు వుండిపోయింది.

